క్లుప్తంగా

గంగమ్మకు పూజలు


గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న రైతులు

పాములపాడు: స్థానిక ఎస్‌ఆర్ ఎంసీ కాలువ వద్ద మంగళవారం రైతులు వర్షం కోసం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి ఆశాజనకంగా వర్షాలు కురవకపోవడంతో పైర్లు ఎండిపోతుండటంతో ముందుగా శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్‌ఆర్‌ఎంసీ కాల్వ వద్ద గంగమ్మ విగ్రహాన్ని తయారు చేసి చీర, సారె, గాజులు, పసుపు, కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ పాండే

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు కోర్టుల సముదాయంలో ఈనెల 13న జరగబోయే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ సూచించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కో – ఆర్డినేషన్ సమావేశంలో ఆయన పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడారు. రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్‌లో కేసులు ముగించుకునేలా కక్షిదారులకు నచ్చజెప్పాలన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులకు చట్టబద్ధత ఉంటుందన్న విషయం వారికి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. సమావేశంలో సీఐలు సురేష్ కుమార్‌రెడ్డి, రాము, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

జాబ్ కార్డుల పంపిణీ

వెలుగోడు: స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో వ్యవసాయ కూలీలకు జాబ్ కార్డులు పంపిణీ చేశారు. ఇటీవల అబ్దుల్లాపురం గ్రామ పంచాయతీలో అంబుడ్స్‌పర్సన్ క్షేత్ర స్థాయిలో పర్యటించిన సమయంలో జాబ్ కార్డుల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలించిన అధికారులు మంగళవారం జాబ్ కార్డులు పంపిణీ చేశారు. వలసలు నివారించేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో నాగజ్యోతి సూచించారు.

'స్వామిత్వ'ను పూర్తి చేయాలి

పాములపాడు: స్వామిత్వ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం చెలిమిల్ల గ్రామంలో స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది ఇంటి కొలతలు తీయడాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి యజమాని వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు.

తాగు నీటి పైపులైన్ ఏర్పాటు

పాములపాడు: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మంగళవారం తాగు నీటి పైపులైన్ పనులు చేపట్టారు. కంబాలపల్లి పాములపాడుకు మజారా గ్రామం. ఏళ్ల క్రితం పైపులైన్ వేసిన పైప్‌లైన దెబ్బతినడంతో నీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కొత్త పైపులను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచు భాగ్యమ్మ తెలిపారు.

శ్రీశైలంలో ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో లోకకల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు నిర్వహించారు. మంగళవారం స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. ముందుగా అర్చకులు సేవా సంకల్పాన్ని పఠించి, మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేసి షోడశోపచార పూజలు జరిపారు.

ఊయలసేవ

మూలానక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీశైల భ్రమరాంబాదేవికి అర్చకులు ఊయలసేవ నిర్వహించారు. ఊయలలో స్వామిఅమ్మవార్లను ఆశీనులను చేసి పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామ పూజలు జరిపించారు.

సామాజిక తనిఖీ బహిరంగ విచారణ

ఆత్మకూరు: ఉపాధిహామీ పథకంలో వరకు జరిగిన పనులపై మంగళవారం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఎంపీడీఓ సయ్యద్‌ఉమ్మర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ప్రజావేదికలో ప్రిసైడింగ్ అధికారి సూర్యనారాయణ, స్టేట్ రిసోర్స్ పర్సన్ చంద్రమోహన్, జిల్లా విజిలెన్స్ అధికారులు షీబా, పరమేశ్వరుడు, సహాయ పథకం సంచాలకులు యేసుదాసు, ఏపీఓ నాగమ్మ, మనోహర్, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ రూ.24412 రికవరీ చేశామని, రూ.12 వేలు పెనాల్టీ వేశామని తెలిపారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

ఆత్మకూరు: దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేశం తిరుపంరెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ స్మృతివనంలో జరిగిన కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ రైతుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, రుణ మాఫీ, పేదల కోసం ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ప్రజల కోసం పరితపించే నాయకుడన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. అంతకుముందు ఆత్మకూరులోని నంద్యాల టర్నింగ్ వద్ద, కరివేన గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వెలుగోడు మండలం అధ్యక్షులు అంబల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వెంకటస్వామిగౌడ్, మొముని మున్నీర్‌బాషా, విజయ్, రవి, లక్ష్మిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


స్మృతివనంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ సీనియర్ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి తదితరులు

- ఆత్మకూరు మండలం నల్లకాల్వ సమీపంలోని వైఎస్‌ఆర్ స్మృతి వనంలో వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోకారి, ఎల్లప్ప, శంకరరెడ్డి, రహంతుల్లా, చంద్రశేఖరరెడ్డి, దరగమ్మ పాల్గొన్నారు.
- **ఆత్మకూరురూరల్:** మండలంలోని కరివేన గ్రామ ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు సురేష్, లక్ష్మన్న, బర్నాల తదితరులు పాల్గొన్నారు.


కరివేనలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


బుక్కాపురంలో..

- **మహానంది:** వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బుక్కాపురం ఆర్‌బీకే వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా పాల మహేశ్వరరెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, బుక్కాపురం సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ పంచాయతీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండా మధుసూదన్‌రెడ్డి, పబ్లిసిటీ వింగ్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఏవీ కృష్ణారెడ్డి, గోపవరం, తమ్మడపల్లె సర్పంచులు వంకె సుదర్శనం, కొమ్మా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **శ్రీశైలంప్రాజెక్ట్:** స్థానిక బస్టాండ్ ప్రాంగణంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వట్టి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కుడుముల మూగెన్న, బక్కన్న, దానియేలు, గడ్డం వెంకటరెడ్డి, గౌస్‌మొహిద్దీన్, వెంకట్, షాలూమియా, కాంతారావు, కోటమ్మ, దమయంతి, పార్వతి పాల్గొన్నారు.


బండిఆత్మకూరులో ..

- **బండి ఆత్మకూరు/వెలుగోడు:** వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించారు. బండిఆత్మకూరులో పార్టీ మండల అధ్యక్షుడు బారెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, వెలుగోడులోని పొట్టి శ్రీరాములు కూడలిలో ఆ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో నియోజకవర్గ నేత శిల్పా భువనేశ్ రెడ్డి పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బండిఆత్మకూరు ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి రెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల రమణ, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, సర్పంచ్ కుమార్, వెలుగోడు పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్ జిల్లా అధికార ప్రతినిధి దేశం తిరుపంరెడ్డి, సర్పంచ్ వేల్పుల జయపాల్ తదితరులు పాల్గొన్నారు.



వెలుగోడు పొట్టిశ్రీరాములు సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

పేదల పక్షపాతి వైఎస్సార్

నందికొట్కూరు: ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చిన పేదల పక్షపాతి మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దార సుధీర్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించుకున్నారు. కోట వీధిలోని నాయకులు ఉపేంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, పాత బస్టాండ్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దార సుధీర్ తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దార సుధీర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, రుణ మాఫీ, ఉచిత కరెంట్ తదితర పథకాలతో ప్రతి ఒక్కరి మదిలో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మాట తప్పకుండా అమలు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, నాయకులు సోమల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగళి కృష్ణ, షేక్ నాయబ్, సర్పంచులు జనార్దన్‌గౌడ్, నాగార్జునరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

- **జూపాడుబంగ్లా:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించి 16 ఏళ్లైనా నేటికీ ప్రజల గుండెల్లో జీవించి ఉన్నాడని దార సుధీర్ అన్నారు. జూపాడుబంగ్లా సంతగేటు ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్త నరసింహయాదవ్ ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుధీర్ మాట్లాడుతూ వైఎస్సార్ పేదల కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి తదితర పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల రైతులతో కలిసి ఈనెల 6తేదీన ఆత్మకూరులో యూరియ కొరతపై ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాగార్జున రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోసిక తిరుమలేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, నాయకులు మద్దిలేటిరెడ్డి, పల్లెగోపాల్‌రెడ్డి, వై.వెంకటరమణ, నరసింహయాదవ్, నక్క చిన్నమల్లయ్య, తర్తూరు నరేష్‌రెడ్డి, పీఎం మహేష్, సుంకిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆనంద్, నాగేశ్వరరెడ్డి, స్వామిదాసు పాల్గొన్నారు.


ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు బెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దార సుధీర్


కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- **కొత్తపల్లి:** మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగపల్లి గ్రామంలో దివంగత నేతకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కో–ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్‌గౌస్, ఎంపీటీసీ శివన్న, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్‌బాషా, సింగల్ విండో మాజీ చైర్మన్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, కోఆప్టెడ్ ముర్తుజావలి, నాయకులు బాలసుబ్బారెడ్డి, అంబయ్య, యుగంధర్‌రెడ్డి, బాలునాయక్, ఉశేన్, నరసింహులు, ఓబుల్‌రెడ్డి, కమలాకర్, స్వామిదాసు, శివలింగం, దరగయ్య, చరణ్, మాలిక్, నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శేఖర్, మాబాషా, సలీం, ప్రభాకర్ పాల్గొన్నారు.


వైఎస్సార్ అమర్‌హే అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు

- **పగిడ్యాల:** పగిడ్యాల, నెహ్రూనగర్, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, నాయకులు అస్లాంబాషా, ఉస్మాన్‌బాషా, మహబూబ్‌బాషా, శశిగౌడ్, విష్ణువర్ధన్ నాయుడు, రమణ, దేవేంద్ర, రమణాప్రసాద్, కుమ్మరి కురుమన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


పగిడ్యాలలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న అభిమానులు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పాములపాడు: ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ఆదాయం గడించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని చెలిమిల్ల గ్రామంలో రైతులు సాగు చేసిన మునగ పంటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు సబ్సిడీలో మునగ మొక్కలను పంపిణీ చేశామన్నారు. పంట సాగు బాగుందని, ఎప్పటికప్పుడు ఉద్యానశాఖ అధికారుల సలహాలు, సూచనలతో పంట దెబ్బతినకుండా సాగు చేసుకోవాలని సూచించారు. మరికొంత మంది రైతులకు వీటిపై అవగాహన కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏపీఓ జయంతి ఉన్నారు.


మునగ పంటను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఏపీఓ

కాణిపాకం వరసిద్ధి వినాయకుడికి మల్లన్న పట్టువస్త్రాలు


వరసిద్ధి వినాయక స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న శ్రీశైల, కాణిపాకం ఆలయాల ఈఓల దంపతులు

శ్రీశైలంటెంపుల్: కాణిపాకంలో వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. గత నెల 27 నుంచి కాణిపాకంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చకులు, వేద పండితులు, పలువురు అధికారులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా కాణిపాక దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె.పెంచల కిషోర్, అర్చకులు, వేదపండితులు సాదరంగా శ్రీశైల దేవస్థాన అధికారులకు ఆహ్వానించారు. తరువాత సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, పూజాదికాలను జరిపించారు. అనంతరం శ్రీశైల దేవస్థాన అధికారులను, అర్చకులు కాణిపాక ఈఓ, అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనంతో సత్కరించారు.



మల్లన్న సేవలో ఉత్తరప్రదేశ్ మంత్రి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను ఉత్తరప్రదేశ్ ఒకేషనల్ విద్యా మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నందికొట్కూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్.సునీత తెలిపారు. మంగళవారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ బోటనీ 1, కామర్స్ 1 పోస్టులకు సంబంధిత పీజీలో 55 శాతం మార్కులున్న ఓసీ, బీసీ అభ్యర్థులు, 50 శాతం మార్కులున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. 8న కళాశాలలో ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

ఉపాధి పనులు నాణ్యతతో చేపట్టాలి

వెలుగోడు: ఉపాధి పనులు నాణ్యతతో చేపట్టాలని అంబుడ్స్ పర్సన్ సురేంద్రకుమార్ సూచించారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఆయన సమావేశమై పలు సూచనలు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు పూటలా పని ప్రదేశానికి వెళ్లాలన్నారు. ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, ఏఈ హౌసింగ్, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు వేతనాలు పెంచాలి

జూపాడుబంగ్లా: ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్ణ, మండల నాయకుడు రాము డిమాండ్ చేశారు. మంగళవారం పారుమంచాల పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆశవర్కర్లకు నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహానందిలో వర్షం

మహానంది: బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మహానంది మండలంలో మంగళవారం వర్షం కురిసింది. పుణ్యక్షేత్రం పరిసరాలతో పాటు అయ్యన్ననగర్, శ్రీనగరం, అల్లీనగరం తదితర గ్రామాల పరిధిలో ఓ మోస్తరు వర్షం పడింది.

నీటిని బయటకు పంపాలి

పాములపాడు: పొలంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని కాలువలు తీసి బయటకు పంపాలని మండల వ్యవసాయాధికారి మహేశ్వరరెడ్డి సూచించారు. మంగళవారం చెలిమిల్ల, లింగాల గ్రామాల పరిధిలోని పొలాలను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో రైతులతో సమావేశమై పలు సూచనలు ఇచ్చారు.

భూసర్వేపై సమస్యలుంటే ఫిర్యాదు చేయండి

జూపాడుబంగ్లా: మండలంలోని 80బన్నూరు గ్రామంలో సమగ్ర భూ సర్వే పూర్తైనందున గ్రామ రైతులకు ఏమైనా సమస్యలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామని తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. మంగళవారం గ్రామసచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 4,767.348 ఎకరాల విస్తీర్ణం ఉండగా 3,020 భూ కమతం పటాలను నమోదు చేసినట్లు తెలిపారు. భూసర్వే చేసిన మొత్తం విస్తీర్ణానికి సంబంధించి ఆర్‌ఓఆర్‌లను గ్రామసచివాలయం నుంచి ప్రచురించినట్లు తెలిపారు. రైతులు ఆర్‌ఓఆర్ ను పరిశీలించుకుని విస్తీర్ణం, రైతుల పేర్లు, అడ్రస్సులలో తేడాలుంటే లిఖితపూర్వకంగా తగిన ఆధారాలతో 21రోజుల్లోగా ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌నాగన్న, మండల సర్వేయర్ అతీఫ్, వీఆర్వోలు ఈశ్వరయ్య, సాయిబాబా, చచంద్రశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి నిర్మలమ్మ, సర్వేయర్లు సుధాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్

కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

పగిడ్యాల: సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెబుతామని సీపీఐ మండల కార్యదర్శి అబ్దుల్‌మజీద్ హెచ్చరించారు. హామీలను అమలు చేయాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్నా వాటిని అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం జీఓలను అమలు చేయాలన్నారు. మృతిచెందిన భవన నిర్మాణ కార్మికులకు చంద్రన్న బీమా సొమ్మును మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. హామీలను అమలు చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శివరాముడుకు అందజేశారు.

కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

పగిడ్యాల: కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పడమర ప్రాతకోట గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు రూ. 2 లక్షల కోట్లు అప్పు చేసిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. పాలనను గాలికొదిలి ప్రశ్నించేవారిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతున్న ప్రభుత్వ తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. యూరియా కొరతతో అన్నదాత అల్లాడిపోతున్నా కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ఇదే విషయమై ఈనెల 6న ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి తరలిరావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు, మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, పార్టీ నాయకులు రమణప్రసాద్, నారాయణ, సురేంద్ర, ఉసేన్‌బాషా, అలీబాషా, అమీర్‌బాషా, కురుమన్న, సిలార్‌సాహెబ్, పుల్లారెడ్డి, అంబటి శివశంకర్‌రెడ్డి, మురళీ, నందీశ్వరగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మంత్రసాని మల్లయ్య, నబీ, మాబాష, నూర్, లింగం గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్